క్లుప్తంగా

చెరువుల ఆక్రమణపై విచారణ జరపాలి

జన్నారం: మండలంలోని పలు చెరువులు ఆక్రమణకు గురయ్యాయని, కొందరు నాయకులు చెరువు భూములను కబ్జా చేసుకుని అక్రమ పట్టాలు పొందుతున్నారని, అన్ని చెరువుల ఆక్రమణపై అధికారులు విచారణ జరపాలని మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి దాసరి తిరుపతి డిమాండ్ చేశారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

10న మెగా రక్తదాన శిబిరం

కాసిపేట: కల్వరి మినిస్ట్రీస్ ప్రవీణ్ షారూర్ పౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఈ నెల 10న కల్వరి చర్చీలో నిర్వహించనున్నట్లు కల్వరి మినిస్ట్రీస్ షారూర్ పౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. తలసేమియా, సికిల్‌సేల్ వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అందించడానికి పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మెగా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ కాసిపేట రెవెన్యూ శాఖ వారి సహకారంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మినీ లెదర్‌పార్క్ ప్రారంభించాలి

మందమర్రిరూరల్: మండల కేంద్రంలోని పాలవాగు సమీపంలో నిర్మించే మినీ లెదర్ పార్క్‌ను వెంటనే ప్రారంభించాలని వైఎస్సార్‌టీపీ ధళిత విభాగం జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మంగళవారం డిమాండ్ చేశారు. లెదర్ పార్క్ ఏర్పాటు చేయకపోవడం వల్ల, దానికి కేటాయించిన స్థలం కబ్జాకు గురవుతోందని ఆరోపించారు. లెదర్‌పార్క్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని పార్టీ అధినేత్రి షర్మిల దృష్టికి తీసుకెళ్లి, తదుపరి కార్యాచరణ చేపడుతామని తెలిపారు. ఆయన వెంట పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమొద్దీన్, నాయకులు ప్రభుదేవ్, జావేద్ పాష, చరణ్, సుధీర్, అజయ్ ఉన్నారు.

ఘనంగా వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు



కొల్లూర్‌లో వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు

కోటపల్లి: స్థానిక వైస్ ఎంపీపీ వాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. కొల్లూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ జంగ రమేశ్ రెడ్డి, వెలమపల్లిలో రాజేందర్‌రెడ్డి, రాంపూర్‌లో విద్యాసాగర్, పిల్లి భారతి, ఆలుగామలో కుమ్మరి సంతోశ్, జనగామలో లక్ష్మణ్‌గౌడ్, తిరుపతి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు దాతల చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ వద్ద మూడు రోజుల క్రితం కారు, బైకు ఢీకొన్న ప్రమాదంలో మండలంలోని ద్వారక, ధర్మరావుపేట గ్రామాలకు చెందిన చిరంజీవి, వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. వీరిద్దరి ఆసుపత్రి ఖర్చుల కోసం ద్వారకకు చెందిన కస్తూరి వెంకటేష్, తన వాట్సాప్ ద్వారా తన మిత్రులు, పలువురు దాతల నుంచి సాయం కోరగా రూ.60వేలు జమ కావడంతో వాటిని, క్షతగాత్రులిద్దరికి, చెరో రూ.30వేల చొప్పున స్థానికులతో కలిసి, మంగళవారం మంచిర్యాల ఆసుపత్రికి వెళ్లి అందించారు.

మహిళలకు ఆటల పోటీలు



సోమగూడంలో కబడ్డీ ఆడుతున్న మహిళలు

కాసిపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సోమగూడం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ, ఖోఖో, స్పూన్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందించనున్నట్లు సర్పంచ్ ప్రమీలగౌడ్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జాడి ప్రమీల, సల్మా, నాయకులు జ్యోతి, తిరుమల, లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హోలీ సంబురం..!

జిల్లాలో ఘనంగా రంగుల పండుగ | వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు | సందడిగా గడిపిన చిన్నారులు



గుడిపేట పునరావాస కాలనీలో చిన్నారుల సందడి



సాక్షి నెట్‌వర్క్: రంగుల పండుగ హోలీ పర్వదిన వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే హోలీ వేడుకలు ఆరంభమయ్యాయి. రంగుల డబ్బాలతో వీధుల్లో తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగు చల్లుకుంటూ సందడిగా గడిపారు. చిన్నా, పెద్దా తారతమ్యబేధం లేకుండా ఆనందోత్సాహాలతో రంగుల పండుగలో భాగస్వాములయ్యారు. చిన్నారులు, యువకులు డప్పుల చప్పుళ్లతో హంగామా చేశారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు వేడుకల్లో పాల్గొనగా, బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్య హాజరై ప్రజలతో సందడి చేశారు. సింగరేణికి సెలవు దినం కావడంతో కార్మిక వాడల్లో పెద్దఎత్తున సంబరాలు జరిగాయి. రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్మిక సంఘాల నేతలు, కార్యకర్తలు , పార్టీల నాయకులు వారి కార్యాలయాల వద్ద సంబురాలు నిర్వహించారు. గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ రామకృష్ణ, అదనపు కమాండెంట్ సురేశ్, అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్, సిబ్బంది హోలీ వేడుకల్లో మునిగితేలారు.



మంచిర్యాలఅర్బన్: రాంనగర్‌లో వేడుకల్లో మహిళలు, చిన్నారులు



మంచిర్యాలఅర్బన్: గౌతమినగర్‌లో మంజునాథ అపార్ట్‌మెంట్ వద్ద..



జన్నారం: హోలీ సంబరాలు చేసుకుంటున్న యువకులు



భీమిని: కన్నెపల్లిలో చిన్నారుల సంబురాలు



గోసేవా మండలిలో చిన్నారుల కేరింతలు



శ్రీరాంపూర్: వేడుకల్లో పాల్గొన్న ఎఫ్‌డీవో



మందమర్రిరూరల్: ఇల్లందు క్లబ్‌లో...



తాండూర్: మాదారంలో వేడుకల్లో యువకులు



రెడ్డికాలనీలో రంగులు పూస్తున్న మహిళలు



కోటపల్లి: హోలీ సంబరాల్లో కార్యదర్శులు



పాతమంచిర్యాల: గాయత్రిమాత కాలనీ వాసులు



లక్సెట్టిపేట: హోలీ సంబురాలు



జిల్లా కేంద్రంలో హోలీ ఆడుతున్న చిన్నారులు



దండేపల్లి: రంగులు చల్లుకుంటూ...



చెన్నూర్: వేడుకల్లో పోలీసులు, ఉద్యోగులు



దండేపల్లి: రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



భీమారంలో హోలీ సంబరాల్లో ఎస్సై సుధాకర్



కాసిపేట: వేడుకల్లో చిన్నారులు



జైపూర్: ఇందారంలో..



భీమారంలో..



రెడ్డికాలనీలో రంగులతో ఆడుతున్న చిన్నారులు



నెన్నెలలో...



చెన్నూర్: వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



బెల్లంపల్లి: డప్పులతో చిన్నారులు, యువకులు



బంగ్లా ఏరియాలో అధికారుల కుటుంబ సభ్యులతో జీఎం



మంచిర్యాల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

కంపుకొడుతున్న కాలువ

అటెన్షన్ ప్లీజ్..



పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో మురుగు కాలువలో నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. కాలువ రోడ్డు పక్కనే ఉండడంతో చెత్తతో పాటు కోళ్ల వ్యర్థాలు, జంతు కలేబరాలను కాలువలోనే పడేస్తున్నారు. ఆరు నెలల నుంచి మురుగు కాలువను శుభ్రం చేయలేదని స్థానికులు వాపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయాలని వారు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి: జి. రాజు, మున్సిపల్ కమిషనర్ ఫోన్ నంబర్: 9849905886

గూడెంలో ఘనంగా పౌర్ణమి జాతర

దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో ఫాల్గుణ పౌర్ణమి జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సత్యదేవుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నోముకున్నారు. దీంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. మంచిర్యాల ట్రైనీ కలెక్టర్ పూజారి గౌతమి తన తల్లిదండ్రులతో కలిసి సత్యదేవున్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ట్రైనీ కలెక్టర్‌కు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



రామకృష్ణాపూర్: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ 23వ వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మందమర్రి జీఎం శ్రీనివాస్ దంపతులు,తదితరులు పాల్గొన్నారు.